# 'కుక్కకాటుకి చెప్పుదెబ్బ'

## ఆదినారాయణ



సి.ఎం. పేషీలో కంప్యూటర్ ముందు కూర్చున్న ఉద్యోగి జి.ఓ.ని ముఖానికి పట్టిన చెమట తుడుచుకుంటూ హడావుడిగా టైప్ చేస్తున్నాడు....

అతడికి ఆ విషయం ఏమిటో పూర్తిగా తెలియదు...

కానీ దాన్ని చదువుతూ టైప్ చేస్తూ ఉంటే బి.పి. పెరిగిపోతోంది.

ఇంకో గంటలో ప్రెస్‌మీట్ అరేంజ్ చేశారు సి.ఎం.

అందరికీ ట్రూ కాపీలు పంచబడ్డాయి.

విలేఖర్లు కళ్ళు పెద్దవి చేసి చదవసాగారు.

"ఇది క్లిక్ అవుతుందంటారా?"

"అనే అనుకుంటున్నాను..."

"ఇదీ ఓ అవినీతి పుట్ట అవుతుందేమో...." ఇంకో విలేఖరి అడిగాడు.

"అదీ ఆలోచించాను... ఇది ప్రజలకి మేలు చేకూర్చే ఓ అద్భుత పథకం..." సి.ఎం. జవాబిచ్చాడు.

"ఎలా...?"

"ముందు... ముందు మీకే తెలుస్తుంది".

"సార్! అసలు మీకీ ఐడియా ఎలా వచ్చింది..."ఓ ప్రముఖ దినపత్రిక విలేఖరి అడిగాడు.

సి.ఎం. గాఢంగా శ్వాస వదిలి... చెప్పనారంభించారు...

"ఆ రోజు ప్రముఖ రచయిత, దర్శకులు జంధ్యాలగారు చనిపోయారు..."

అంతా నిశ్శబ్దంగా వింటున్నారు.

"మీ పత్రికల వాళ్ళే ఆయన గురించి వ్యాసాలు రాశారు. అందులో ఆయన మొదటి రచన 'ఏక్ దిన్ కా సుల్తాన్' అని అది సూపర్‌హిట్ 'నాటిక'నీ... అక్కడ్నించి ఆయన కళాప్రస్థానం మొదలైందనీ ఉంది. ఆసక్తి కొద్దీ దాన్ని తెప్పించుకుని చదివాను. అప్పుడు తట్టిన పథకం ఇది..." చెప్పడం ఆపారు సి.ఎం. మళ్ళీ ఆయనే 'ఏక్ దిన్ కా సుల్తాన్' కథలో తమ కార్యాలయంలో ఆఫీసర్‌గా జాయినవమని ఒక వ్యక్తికి చేరాల్సినది. అదే పేరు గల ఇంకో వ్యక్తికి చేరుతుంది అపాయింట్‌మెంట్ ఆర్డరు.

అపాయింట్‌మెంట్ అందుకున్న వ్యక్తి ఆఫీసర్‌గా జాయినయ్యి చేసే హంగామా ఈ కథ నిండా నవ్వులు పూయిస్తుంది. అంతేకాకుండా తిరుమల తిరుపతి దేవస్థానంలో ఇలాంటి పథకమే ఒకటుంది... అది 'పిల్‌గ్రిం విట్‌నెస్' తి.తి.దే.లకు సంబంధం లేని ఒక యాత్రికుడు ఆ రోజు పరకామణిలో సాక్ష్యంగా ఉండి సంతకం చేయాలి. నాటికలో యాధృచ్ఛికంగా జరిగింది నిజం చేస్తూ ఆల్‌రెడీ టి.టి.డి. వారు ఫాలో అవుతున్న ఈ రెండింటి మేళవింపే ఈ పథకం. మీకిప్పటికే అర్థమైందనుకుంటున్నాను..." అని లేచారు సి.ఎం.

రాత్రి తొమ్మిది కొట్టగానే అందరూ టీ.వి. ముందు కూర్చునే సరికి ఆ టీ.వి. ప్రముఖంగా ఆ న్యూస్‌నే కవరేజ్ ఇస్తూ వివరించింది. ఈ పథకాన్ని న్యూస్ సారాంశం రీడర్ ఈ విధంగా చెప్పుకుపోతోంది.

"జన్మభూమి, ప్రజల వద్దకు పాలన, దీపం, ఆదరణ, వంటి ఎన్నో ఉపయుక్తమైన పథకాల సృష్టికర్త మన రాష్ట్ర ముఖ్యమంత్రి నేడో వినూత్న పథకం ప్రవేశపెట్టారు.

దాని పేరు 'ఏక్ దిన్ కా అధికారి...'

పథకం వివరాలు ఇలా ఉన్నాయి.

ప్రతి ప్రభుత్వ కార్యాలయం ప్రతి రోజు ఒక్కో సామాన్య, ప్రభుత్వానికి సంబంధం లేని పౌరుని సమక్షంలో తమ విధులు నిర్వర్తించాలి. పౌరుని ఎన్నుకునే విధానం ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాలు చేరే ఏర్పాట్లలో ఉన్నాయి.

ఒక రోజు వచ్చిన పౌరుడు మరో రోజు ఆ పథకంలో పాల్గొనడానికి లేదు అని ముఖ్యమంత్రి అన్నారు..."

న్యూస్ ఇలా సాగిపోతోంది.

సామాన్య పౌరులు ఎగిరి కేరింతలు కొడుతున్నారు.

ప్రభుత్వోద్యోగుల గుండెలు అప్పటికే మోకాళ్ళను చేరి పాదాల దిశగా జారిపోతున్నాయి.

* * *

ఎమ్మార్వో కార్యాలయ ప్రాంగణం అది.

యాదగిరి, రంగారెడ్డి, శాయిరామ్ ఆ కార్యాలయ ఉద్యోగులు...

ఎమ్మార్వో లోపల తల పట్టుకుని కూర్చుని ఉన్నాడు. అటెండరు ఓటర్ల లిస్టు చీటీలను మడత వేస్తున్నాడు. శాయిరాం కాస్త దిగులుగానే డ్రా తీసే మిషన్‌ని తీసుకువచ్చి అక్కడ పెట్టాడు.

చీటీలు డబ్బాలో వేశారు.

"కొత్త కొత్త పథకాలు కనుక్కుని మన సి.ఎం. పరేషాన్ చేస్తుండు... ధూ నీ యవ్వ... మన బతుకుల్ల మన్నుగొట్ట..." అని విసుక్కుంటున్నాడు యాద్గిరి.

"గట్టిగా అరవకయ్యా... ఇలా ఎవరూ మాట్లాడుకోకూడదని ప్రతి ఆఫీసులో వీడియో కెమెరాలు పెట్టించినా పెట్టిస్తారు మన ముఖ్యమంత్రి..." అన్నాడు రంగారెడ్డి.

పది మంది దారిన పోయే పౌరులను పిలిపించారు డ్రా తీయటం కోసం.

"పదిమందినీ పిలిచే తీయాలా...?" అడిగాడు శాయిరాం.

"మాన్యువల్ చదవలేదా?" అన్నాడు రంగారెడ్డి అప్పటికే పథకం వివరాలు కంఠతా పట్టేసిన అతను.

డ్రా తీశారు. ఈ రోజు పథక విజేత జుట్టు పోలిగాడు. వయసు నలభై రెండు. వృత్తి కూలీ.

ఎమ్మార్వో జీప్ పంపాడు ఆ రోజు అధికారిని ఎక్కించుకు రావటానికి.

రంగారెడ్డి హంగామా చేసేస్తున్నాడు. అటెండర్ చేత పళ్ళెం క్లీన్ చేయించాడు. శాయిరాంని, యాదగిరిని పూలమాల, కర్పూరం, కుంకుమ వంటి వాటి కోసం బజారుకి తరిమాడు.

సీరియల్‌లో హీరోయిన్ కష్టాలకు తనూ కుమిలి కుమిలి బాధపడే ప్రేక్షకురాలి మొఖంలా ఉంది ఎమ్మార్వో ముఖం.


జీప్ వచ్చి ఆగింది.

రంగారెడ్డిలో టెన్షన్.

## చెడ్డ గుణం

కపూర్ గర్ల్‌కు కొంచెం తల బిరుసు ఎక్కువ అన్న విషయం బాలీవుడ్‌లో అందరికీ తెలిసిందే. ఈ విషయంలో కరీనా అందరికంటే ముందుంటుంది. ఇప్పటివరకూ నటించిన ఒక్క సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సాధించకపోయినా ఆమెకు తలబిరుసు మాత్రం తగ్గలేదు. మై 'ప్రేమ్‌కి దీవానీ హూ' చిత్రం మరీ అంతటి విజయం కాకపోయినా కరీనా సినిమాలన్నింటిలోకీ ఫరవాలేదనిపించింది. అయినా కరీనా దర్శకులను విమర్శించడం మానలేదు. సినిమాకు ముందు దర్శకులను తెగపొగడటం, ఒకవేళ సినిమా ఫ్లాప్ అయితే తాను చేసిన పొగడ్తలన్నీ వెనక్కి తీసుకోవడం కరీనాకు బాగా అలవాటైపోయింది. దీనితో ఒకసారి దర్శకులు కరీనాను తమ సినిమాల్లో తీసుకుంటున్నా, మళ్ళీ ఆమెతో కలిసి సినిమా చెయ్యడానికి భయపడుతున్నారు.





ఈ లోగా శాయిరాం వాళ్ళూ వచ్చారు.

ఎర్రినీళ్ళు కలిపి కర్పూరం వెలిగించి దిష్టి తీసి పూలమాల వేశారు పోలిగాడికి.

"రావయ్యా... మహారాజా రావయ్యా..."

ఒక్క రోజూ మా అధికారివై పోవయ్యా..."

రంగారెడ్డి పాడుతూ ఆహ్వానించాడు.

ఇష్టం లేకున్నా అందరూ పాటకు గంగిరెద్దుల్లా తలలాడించారు.

బెరుకు బెరుగ్గానే పోలిగాడు లోపలికొచ్చాడు.

"అమ్మోరికి బలియ్యబోయే ముందు మేకపోతుకి సేసినట్టు సేస్తుండారు... ఏమిటి బాబయ్యా ఇసయం? మళ్ళీగానీ ఎలచ్చను ఒచ్చేసినాదా?" అడిగాడు పోలిగాడనబడే ఆ 'ఒక రోజు అధికారి' శాయిరాంని.

రంగారెడ్డి వైపు చూశాడు శాయిరాం.

రంగారెడ్డి అతడ్ని సీట్లో కూర్చోబెట్టి ఉన్న విషయమంతా వివరిస్తున్నాడు.

ఎమ్మార్వో చాటుకెళ్ళి ముక్కు చీదుకుని కళ్ళనీళ్ళని తుడుచుకుంటున్నాడు కర్చీఫ్‌తో.

విషయం మొత్తం అర్థమైపోయింది జుట్టు పోలిగాడికి.

పోలిగాడి యాక్షన్ స్టార్ట్ అయ్యింది.

స్వతహాగా పోలిగాడు బాగా సినిమాలు గట్రా చూస్తూ ఉంటాడు... నాటకాలు అంటే చెవి కోసుకుంటాడు.

అటెండరు గోవిందరావుని పిలిచాడు ముందుగా

చెవిలో ఏదో చెప్పాడు 'అలాగే'నంటూ దౌడు తీశాడు గోవింద్రావ్.

రంగారెడ్డి అతి వినయంగా టీ తెచ్చి ఇచ్చాడు.

శాయిరాం. ఎమ్మార్వో వారి వారి సీట్లలో బిక్కుబిక్కుమంటూ కూర్చున్నారు.

యాదగిరి మాత్రం 'ధూ... ధూ...' అని ఊస్తూనే ఉన్నాడు. ఏదో జబ్బు చేసిన వాడిలా....

గోవిందరావు వచ్చి చేరాడు ఆఫీసుకి. చేతిలో టేప్ రికార్డర్‌తో.


యాక్షన్ నెంబర్ వన్ స్టార్ట్ అయ్యింది.

చెప్పినట్లుగానే 'ఒరే రిక్షా' క్యాసెట్ తెచ్చాడు గోవిందరావ్.

"నా ప్రశ్నకు జవాబు చెప్పు పోలీసుదొరో..." పాటని పెట్టారు.

బ్రహ్మాండంగా సౌండ్ పెట్టి కాలు బల్లపై పెట్టి చుట్ట తీసి వెలిగించాడు పోలిగాడు.

"సిట్యువేషనల్ సాంగ్..." అన్నాడు సాయిరాం.



# సంకష్ట చతుర్థి వ్రతము

వేద కాలం నుండి పూజింపబడుతున్న అతి ప్రాచీన దైవమైన గణపతి 'ఓం'కారం యొక్క బీజాక్షర స్వరూపం. అందుకే విఘ్నేశ్వర నామ స్మరణతో మొదలయ్యే సర్వ కార్యాలూ నిర్విఘ్నంగా నెరవేరడం వల్ల అశేష జనావళి నిండు మనస్సుతో పూజిస్తున్నారు.

భాద్రపద శుద్ధ చవితి మహా గణపతి జన్మదినమైనందున వినాయక పూజకి ఆ రోజు ప్రశస్తమైన పుణ్యదినం.

వ్యాస విరచిత గణేశ పురాణంలోని 'ఉపాసనా ఖండం'లో చాలా వ్రతాలు వివరించబడ్డాయి. ఆ వ్రతాల్లో అత్యంత ప్రయోజనకారి 'సంకష్ట చతుర్ది' గణపతి వ్రతము. దీనిని జపహోమ తర్పణాదులతో ఆచరించిన వారిని పట్టి పీడించు సమస్త సంకటములు నశించి ఎప్పటికీ కుదరని సంబంధాలు కుదిరి వివాహాలు జరుగుతాయి. ఇళ్ళ నుండి పారిపోయిన వ్యక్తులు తిరిగి వస్తారు. విడిపోయిన ఆలుమగలు తిరిగి కలుస్తారు. పగవాళ్ళు పెట్టు బాధలు, చిక్కుముడి సమస్యలు, కొలిక్కిరాని వ్యాజ్యాలు, అన్యాయపు అరెస్టులు తొలగిపోయి సుఖశాంతులు వెల్లివిరుస్తాయి. అందుకు నిదర్శనంగా పలు వృత్తాంతాలీ ఖండంలో ఉన్నాయి. బ్రహ్మ ఈ వ్రతం చేసి గణపతి కృపతో సృష్టికార్యాన్ని సమర్థవంతంగా నిర్వహించాడు. శ్రీ కృష్ణుడి మనుమడైన అనిరుద్ధుడు బాణాసురుడి ఆధీనంలో వున్నట్టు ఈ వ్రతం వల్ల తెలిసింది. అలాగే రుక్మిణీ దేవి తన పుత్రుడైన ప్రద్యుమ్నుడుని శంబరాసురుడు అపహరించినట్టు గ్రహించింది. దమయంతి నల మహారాజు ఒకటయ్యారు. అగస్త్యుడు సముద్రపానం చేశాడు. విశ్వ విజయం కోసం మన్మథుడు, బలిని వధించటానికి శ్రీ మహావిష్ణువు, త్రిపురాసుర సంహారంలో శివుడు, మహిషాసుర మర్దనం కోసం పార్వతి, సిద్ధి కోసం మునులు విఘ్న గణపతి వల్ల గెలిచారు.

## ఆచరించే విధానం :

ఇంతటి విశిష్ట శక్తి గల 'సంకష్ట' చతుర్ది వ్రతాన్ని చేయటానికి వేకువన నిద్ర లేచి కాలకృత్యాలు ముగిసేక తెల్ల నువ్వు పిండి నలుగుతో అభ్యంగన స్నానమాచరించాలి. తదుపరి ప్రాణాయామం, చేసి నిర్మల చిత్తంతో గణపతిని ధ్యానించి వ్రత సంకల్పం గావించాలి. పగలు నిత్య కర్మలతో నిష్టగా గడిపి సాయంకాలం చంద్రోదయానికి పూర్వమే గణపతికిష్టమైన ఎరుపురంగు వస్త్రాలు ధరించి పూజ ప్రారంభించాలి. వ్రత విధానం ప్రకారం సాగిన పూజాంతంలో కర్పూర నీరాజనం సమర్పించి సంకట నివారణ ప్రార్థన చేసి 21 రకాల పత్రాలతో, 21 రకాల ఎర్రని పూలతో పుష్పాంజలి చేస్తూ "ప్రణవ స్వరూపా! సంకటహణా! నమోవాకాలు, భక్త ప్రియుడా! శరణు శరణు" అంటూ ఆ దేవుడికి ప్రియమైన సంఖ్య 21 సార్లు ప్రణామం చేసి తమని విఘ్నపతి అనుగ్రహించి సర్వ కార్యసిద్ధి జరగాలని సాష్టాంగ నమస్కారం చేయాలి. అలా చేసిన మరుక్షణం గణపతి అనుగ్రహించి కోరినవి ప్రసాదించి సంకటములను తొలగిస్తాడు. చివరగా హోమ అష్టోత్తరార్చన, తర్వాత 21 రకాల ఫలాలు, 21 కుడుములు, లడ్లు, పాయసం, నైవేద్యం సమర్పించాలి. అనంతరం గురువులకి వాయనములిచ్చి గణేశ కథని పారాయణం చేసి మరలా హస్తిముఖుడికి అర్ఘ్య పాద్యములిచ్చి తిథి నక్షత్ర దేవతలకి ఒక పర్యాయం, చంద్రుడికి ఏడుసార్లు అర్ఘ్యం సమర్పించాలి. తదుపరి క్షమాపణ మంత్రంతో బ్రాహ్మణులకి భోజనం పెట్టి భుక్త శేషాన్ని ప్రసాదంగా స్వీకరించి నియమంతో విశ్రమించాలి. ఈ విధంగా వ్రతమాచరించినవారికి శీఘ్ర శుభ ఫలితాలు కలిగి సమస్త కోరికలు ఈడేరుతాయి. ముఖ్యంగా ఈ వ్రతం చతుర్థి మంగళవారం నాడు ఆచరిస్తే ఇహ పరాలలో సంపదలు, సద్గతీ లభిస్తాయని గణేశ పురాణం వల్ల తెలుస్తున్నది. "విఘ్న వినాశినే శివసుతాయ వరదమూర్తయే నమః"

\- మాధవరపు కృష్ణ

"ఛా... నీయవ్వ!" అని మళ్ళీ ఊసాడు యాద్గిరి.

ఎమ్మార్లో తలుపుకేసి తల బాదుకుంటున్నాడు.

రంగారెడ్డి పోలిగాడి రూంలోకొచ్చి "సార్... పాటా... సౌండ్" అని నసిగాడు.

"మణిసన్నాక కళాపోసనుండాలయ్యా... అది గూడా తెల్వదా... ఎల్లెల్లి పన్జూసుకో... నసగబాక..." అన్నాడు పోలిగాడు.

కోపం దిగమింగి అక్కడ్నించి కదిలాడు రంగారెడ్డి.

ఇక లాభం లేదు. ఈ ఉపద్రవాన్ని ఎలాగోలా ఎదుర్కోవాలి... ఎలా?

"సెలవు పెడితేనో..." అన్నాడు సాయిరాం.

"ఎన్ని రోజులు పెడ్తవ్ సాయిరాం?" అన్నాడు యాద్గిరి.

ఎమ్మార్వో దగ్గరికెళ్ళాడు రంగారెడ్డి.

ఆయన బాహాటంగానే బావురుమన్నాడు.

"కష్టమంటే ఉద్యోగులక్కాక ఊరికే తిరిగే వాళ్ళకి వస్తుందా ఊర్కోండి సార్!" అని ఓదార్చాడు రంగారెడ్డి.

యాక్షన్ నెంబర్ టూ స్టార్ట్ చేశాడు.

గోవిందరావుని పిలిచాడు.

"నీకు రాయడానికొత్తది గ్యందా? బేగెళ్ళి పేపరు, పెన్ను పట్రా... అలాగే అట్టముక్క కూడానయ్యా" అన్నాడు పోలిగాడు.

"కార్యాలయంలో మీకేమైనా ఇబ్బందులు కలిగితే సంప్రదించండి 'ఒక రోజు అధికారి'ని" బోర్డు రాయించి అందరికీ తెలిసేలా తగిలించాడు.

హడావుడిగా ఒకతను బైక్ స్టాండ్ వేసి వచ్చాడు.

యాద్గిరి అతడ్ని కసురుకుంటున్నాడు.

"ఛా... నీకెన్నిసార్లు గిట్ల చెప్పాలయ్యా? ఒక ఉద్యోగి ష్యూరిటీ సంతకం లేందే... సర్టిఫికెట్ ఇయ్యమని" అన్నాడు.

బయటికొస్తూ బోర్డు చూసి, రాత్రి న్యూస్ గుర్తుకొచ్చింది.

పోలిగాడ్ని కలిశాడా యువకుడు.

"సార్! సర్టిఫికెట్‌కి ఒక ఉద్యోగి సంతకం పెట్టాలె సార్!" అన్నాడు

రంగారెడ్డిని పిలిచాడు.

"ఈయనేందో సంతకం గావాలంట నేను గాని పెట్టేయ్యొచ్చా... రంగారెడ్డీ" అడిగాడు పోలిగాడు.

"సార్! మీరూ..." నసిగాడు రంగారెడ్డి.

"నేనూ ఒక రోజైనా అధికారినే గందా..." అంటూ గబగబా తీసుకుని వేలు ముద్ర వేశాడు.

"ఛా... " అంటూనే యాద్గిరి సర్టిఫికెట్ తయారుచేశాడు.

తల బాదుకుంటూనే ఎమ్మార్వో సంతకం చేసేశాడు.

సర్టిఫికెట్ తీసుకున్న అతడు రూ. 500ల నోటు పోతూ పోతూ పోలిగాడికి ఇచ్చి తుర్రుమన్నాడు.

ఆ నోటు కళ్ళకద్దుకుని బొడ్లో దోపుకున్నాడు అతను.

* * *

ఇంచుమించు ప్రతి ప్రభుత్వ ఆఫీసులో కథ ఇలాగే సాగింది.

పోలిగాడి కలెక్షను రెండు వేలు.

ఎమ్మార్వో, స్టాఫ్ తమపై తప్పుగా రిపోర్టు వెళ్ళకుండా మరో వెయ్యి మొత్తం కలిపి మూడు వేల రూపాయలు.

* * *

ప్రెస్ మీట్.

సి.ఎం. ఎదురుగా విలేఖర్లు.

"మీ పథకం విజయవంతమైనట్లేనా?" అడిగాడు ఓ విలేఖరి.

"ఆ విషయం నన్ను కాదు. ఈ రోజు అధికారిగా ఎన్నికైన సామాన్య పౌరుణ్ణి అడగాలి..." సి.ఎం. జవాబు.

"అవినీతి, లంచం యథావిధిగానే సాగిందట...?" మరో విలేఖరి.

"ఆ విషయం నాకనవసరం." సి.ఎం. అన్నాడు.

"అదేమిటండీ?" అడిగాడు ఇంకో విలేఖరి.

"మరేం చెయ్యమంటారండీ...? అన్నమైనా మానుకుంటాంగానీ, అవినీతి మానుకోలేం అంటారు వాళ్ళు. ఇప్పుడూ 'కుక్క కాటుకి చెప్పుదెబ్బ' వచ్చే ఆదాయం. ఆ వచ్చినవాడు తీసుకుపోవటమే కాకుండా తమ ఉద్యోగం ఊడకుండా ఉండేందుకు తమ జేబుడబ్బులు ఖాళీ... వాళ్ళు ప్రజలు వాళ్ళకి సేవకులు వాళ్ళు... వాళ్ళు, వాళ్ళు చూసుకుంటారు ...

వాళ్ళు మేం అవినీతి మానుకుంటాం మహాప్రభో అని అరిచి మొత్తుకుంటారో...

వీళ్ళు (ప్రజలు) ఇప్పటివరకూ వాళ్ళకి ఇచ్చుకుంది తాము పోగొట్టుకుంది భర్తీ చేసుకుంటారో వాళ్ళ వాళ్ళ ఇష్టం...

ఇంతకంటే ఈ సమస్యకి ఈ ప్రజాస్వామిక వ్యవస్థలో మార్గం కనిపెట్టలేం...

జై జన్మభూమి... జై హింద్..."!

అంటూ రెండు వేళ్ళు చూపించి ప్రెస్‌మీట్ ముగించి లేచారు ముఖ్యమంత్రి.

* * *

సమయం రాత్రి 9.00 గంటలు. టీ.వి.లో న్యూస్ రీడర్...

'ఒక రోజు అధికారి' పథకం మొదటి రోజున నేడు విజయవంతంగా ముగిసిందని మన రాష్ట్ర ముఖ్యమంత్రి అన్నారు...

చెప్పుకుపోతోంది.

ఇక సుఖదుఃఖా'లంటారా... ఎవరు పంచుకోవాల్సింది వాళ్ళు పంచుకోసాగారు ఆ వార్త వింటూ ఎవరికి వాళ్ళు....

*

